విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 10 డిసెంబర్ 2025

## కమ్యూనిస్టుపార్టీ సీపీఐ ఉద్యమంలో సమాజ మార్పునకు కృషిచేసిన యోధుల కుటుంబాలకు

# ఈ నెల11న ఆత్మీయుల సన్మాన కార్యక్రమం

గుడిబండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100సంవత్సరాల వేడుకలు సంధర్భంగా కమ్యూనిస్టుపార్టీ సీపీఐ ఉద్యమంలో సమాజ మార్పునకు కృషిచేసిన యోధుల కుటుంబాలకు ఈనెల11వతేదీన లలితకళాపరిషత్ లో జరిగే ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి తరలిరావాలని సీపీఐ మండల కార్యదర్శి యాదవ్ ,సీపీఐ మండల సహయ కార్యదర్శి చేనేతమధు,సీపీఐసీనీయర్ నాయకులు వెంకటరెడ్డి,రైతుసంఘము మండల అద్యక్షులు భయన్నఅద్వర్యములో కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల కుటుంబాలను కలిసి కరపత్రాలద్వారా పిలవడము జరిగింది.

ఈ సంధర్భంగా సీపీఐ మండకార్యదర్శి మధుయాదవ్,మాట్లాడుతూ,
శింగనమల సీపీఐ మండలసమితి అద్వర్యములో
సలకముచెరువు,చీలేపల్లి,కోరివిపల్లి గ్రామాలలొ కమ్యునిస్టు యోధులు కుటుంబాలు అయిన, కామ్రేడ్ నాగయ్య,కూమారుడు,నాగరాజును, కామ్రేడ్ వెంకటరమణయ్య, మనువడు,జయ్ కుటుంబాలను కలిసి లలితకళాపరిషత్ లోఈ నెల11నజరిగే అత్మీయుల సన్మాన కార్యక్రమానికి రావాలని పిలుపునిస్తూ ఈ డిసెంబర్ 26కు భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100సంవత్సరములు పూర్తీ చేసుకుంటున్నది దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము కావాలని మిలిటెంట్ పోరాటములు చేసింది ఏకైక పార్టీ సీపీఐ అనాటినుండి నేటివరకు వెట్టి చాకిరి ముక్తి కొరకు, కార్మికులు కర్షకులకు దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించినది భారతీయ రాజకీయ చరిత్రలో సీపీఐతనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి,విముక్తికోరకు, నిరంకుశ నిజామునుగద్దెదింపడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలు మూడువేల గ్రామాలు విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అనేక సాయుధ పోరాటలకు ఉద్యమాలకు నెలవయింది. అనంతపురం జిల్లాలో సాంఘిక రాజకీయ ఆర్థిక అంశాలను ఎంతోగాను ప్రభావితం చేసిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానిది ఒకపక్క ఉన్నతమైన చదువులు చదివి



సిరిసంపదల జీవితాన్ని గడపడానికి అన్ని అవకాశాలను ఉన్నావాటీనివదలి కొంతమంది కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావడం జరిగింది.జిల్లాలోని ప్రాజెక్టుల సాధన కొరకు రైతాంగ సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు కార్మికుల కర్షకుల కోసం అనేకమైన పోరాటాలు చేయడంలో సిపిఐ పార్టీ అగ్రభాగానఉంది. అందుకోసం రేపు 11 వ తారీఖునజిల్లాకేంద్రములోనిలలితకళాపరిషత్ లో జరిగే ఆత్మీయ యోధుల కుటుంబాల సన్మాన కార్యక్రమానికి సీపీఐ జాతీయ,రాష్టకమ్యూనిస్టుఅధినేతలుహజరౌతున్నారుకావున పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఐ
సిపిఐనాయకులు,నాగభయన్న,నల్లమ్మ,తీరుపాలమ్మ,రామాంజినేయులు,చెన్నప్ప,తాతయ్య తదితరులు పాల్గొన్నారు

## భూసేకరణ తదితర రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సమీక్ష



పుట్టపర్తి , డిసెంబర్ 9 (అనంత ప్రభ )
శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో శనివారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ గారు రీ%-%సర్వే, పిజిఆర్ఎస్, స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ల జాబితా మ్యాపింగ్, హౌసింగ్, భూసేకరణ సహా వివిధ రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దారులు, వీఆర్వోలు, వీఆర్ఏలతో సమీక్ష నిర్వహించి అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ ద్వారా అందుతున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి రీఓపెన్ శాతం పెరగకుండా చూడాలని, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పద్ధతిగా నివేదనలు పంపాలని సూచించారు. ప్రతి ఎండార్స్‌ను నిర్దేశిత ప్రొఫార్మాలోనే పంపాలని స్పష్టం చేశారు.

జిల్లాలో కొనసాగుతున్న రీ%-%సర్వే రెండవ, మూడవ దశల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండవ దశలో ఇంకా పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో డి ఎల్ ఆర్ పనులు తక్షణం పూర్తి చేయాలని, సంబంధిత డివిజన్ ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. మూడవ దశలో గ్రౌండ్ లెవెల్ ప్రక్రియను నిర్దేశితకాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు.

అలాగే వెక్టరోజేషన్, జాయింట్ ఎల్ పి ఎం ల ప్రగతిని సమీక్షిస్తూ, ఎఫ్%-%లైన్ దరఖాస్తులపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం స్పెషల్ సమ్మరీ రివిజన్ మ్యాపింగ్ ప్రగతితో పాటు ఇతర రెవెన్యూ అంశాలపై కూడా సమగ్రంగా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, సర్వే శాఖ ఏడి విజయశాంతి, ఎస్డీసీ రామ సుబ్బయ్య, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 50ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన పరిటాల శ్రీరామ్





- పొదరాళ్లపల్లిలో 14మంది దళితులకు దక్కిన భూమి
- దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను రాజీ మార్గంలో పరిష్కరించిన శ్రీరామ్
- యజమానుల సమ్మతంతో 14మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన శ్రీరామ్

రాప్తాడు , డిసెంబర్ 9 (అనంత ప్రభ )
50ఏళ్లుగా భూమి కోసం జరుగుతున్న వివాదానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శాశ్వత పరిష్కారం చూపారు. ముదిగుబ్బ మండలం పొదరాళ్లపల్లి గ్రామంలో కొందరు దళితులు 51సెంట్లలో గుడిసెలు వేసుకున్నారు. అయితే దీనిపై భూ యజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుమారు 50ఏళ్లుగా వివాదం నడుస్తోంది. భూమి కోసం ఇరు పక్షాల వారు కోర్టుకు వెళ్లినా పరిష్కారం కాలేదు. ఈ విషయాన్ని దళితులు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. 50ఏళ్లుగా ఎవరికీ చెందకుండా ఇబ్బందులు పడుతున్నామని ఇరు పక్షాల వారు శ్రీరామ్ వద్ద వాపోయారు. దీంతో వారితో సుదీర్ఘంగా చర్చించి.. ఇద్దరి మధ్య రాజీ కుదిర్చారు. భూ యజమానాలకు 20సెంట్లు, దళితులకు 31సెంట్లు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చారు. దీనికి ఇరు పక్షాల వారు ఒప్పుకున్నారు. 31సెంట్లలో 10సెంట్లు రోడ్లు, డ్రైనేజీలకు పోనూ మిగిలిన 21సెంట్లలో 14మందికి ఇంటి పట్టాలు అందజేశారు. దళితులకు సంబంధించిన భూమిపై తమకు భవిష్యత్ లో ఎలాంటి హక్కు లేదని యజమానులు కూడా సంతకాలు చేశారు. అనంతపురంలోని తన నివాసంలో ఇంటి పట్టాలు అందజేయగా.. ఇటు దళితులు, యజమానులు శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. 50ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై కోర్టులకు వెళ్లి.. ఏళ్ల తరబడి ఇబ్బందులు పడవద్దని.. రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఇరువురికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ఇలాంటి విషయాల్లో గ్రామంలో పెద్ద మనుషులు చొరవ తీసుకుంటే బాగుంటుందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు....

## తాలారి రంగయ్య కు కోర్ట్ నోటీసు



కళ్యాణదుర్గం, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
పచ్చని గ్రామాల్లో చిచ్చు పెడుతున్న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ..
ఆత్మహత్య ను పరువు హత్య గా చిత్రికరించి కుల ద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. ..
ఈనెల 2తేది న మొదటి నోటీసు జారీ గా 7న మరో నోటీసు అందించిన పోలీసులు ...
ఎలాంటి ఆధారాలు లేకనే ఆత్మహత్య ను హత్యగా చిత్రికరిస్తూ.... రాజకియ కోణం లో ఒక కులానికి ఆపాదించే కుట్ర వైసీపీ సమన్వయ కర్త తలారి రంగయ్య చేస్తున్నారు.
ఇదే విషయం పై హత్యకు సంబదించిన ఆధారాలు ఇవ్వాలని పోలీసులు ఈనెల 2వ తేదీన నోటీసులు జారీ చేసేందుకు వెళ్లగా ఇంట్లో లేరని ఎవరూ లేరని తెలపగా నోటీసు గోడకు అతికించారు.
దీంతో దిక్కరించినట్లు అవుతుందని బయపడిన రంగయ్య పోలీసులకి కాల్ చేసి మరీ నోటీసు అందుకున్నారు.
నోటీసుకు సంబదించిన వివరణ పొంతన లేకుండా సమాధానం ఇవ్వడంతో దీనిపై సంతృప్తి చెందని పోలీసులు వివరణ లో పూర్తి సమాచారం లేదని తిరిగి 7వ తేదీన నోటీసు అందించారు.అందుకు పూర్తి వివరణ ఇవ్వకుండా దాటవేస్తున్నారు.
పచ్చని గ్రామాల్లో కుల చిచ్చు పెట్టి కక్ష లు కార్పణ్యాలకు దారితీసేలా వ్యవహారించడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు.
ఇలాగే వదిలేస్తే కులాల మధ్య చిచ్చు రేగి శాంతి భద్రతలు విఘాదం కలిగే ప్రమాదం ఉందని పలవురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## అటల్ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



ధర్మవరం, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
ధర్మవరం పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మరియు ధర్మవరంలో ప్రారంభం కానున్న "అటల్%-%మోడీ సుపరిపాలన యాత్ర"కు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విచ్చేయనున్న సందర్భంలో, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లను శ్రద్ధగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గారు, డీఎస్పీలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులతో కలిసి సభాస్థలి మరియు పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. పరిశీలన సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు అవసరమైన నిర్మాణ సంబంధిత ఏర్పాట్లు, ముఖ్య అతిథుల రాకపోకలు సాఫీగా సాగేందుకు హైలీప్యాడ్ పనుల పురోగతి, కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేయనున్న ప్రజల రద్దీ నిర్వహణ, వాహనాల పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, స్టేజ్ రూపకల్పన, పబ్లిక్ చెయర్స్ అమరిక, రూట్ మ్యాప్ %డ% సెక్యూరిటీ కారిడార్ వంటి అన్ని ముఖ్య అంశాలను సంబంధిత విభాగాల అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు అందించారు. ప్రతి అంశంలో సమన్వయం బలోపేతం చేయాలని, కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సతీష్ కుమార్ గారు అధికారులకు మరియు సమన్వయ బృందాలకు ఆదేశాలు జారీ చేశారు.
ఈ మహోత్సవ కార్యక్రమం ధర్మవరం పట్టణ ప్రతిష్ఠను మరింతగా ఎత్తిచూపేలా ఉండాలని, అటల్ బిహారీ వాజ్‌పేయి గారి సేవలకు అంకితమైన ఈ చారిత్రాత్మక వేడుక ప్రజల సానుకూల పాల్గొననకు ఘనవిజయం సాధిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు

## రేపటి నుంచి టెట్




అనంతపురం, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఈ నెల 10 నుంచి 21 వరకు జరగనుంది. పరీక్షల నిర్వహణకు ఏడు కేంద్రాలను ఎంపిక చేశారు. ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. టెట్ నిర్వహణపై కలెక్టర్ సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష రెండు సెషన్లుగా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీసు బందోబస్తు నిర్వహంచాలని సూచించారు. నిర్దేశించిన శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి సూచించారు

## యాడికి యువకుడు అర్షాద్ కు హోమియో డాక్టర్ పట్టా



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
తాడేపల్లిగూడెంలోని ఏ.ఎస్.ఆర్ హోమియో మెడికల్ కాలేజ్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో యాడికి మండల కేంద్రానికి చెందిన సామాజికవేత్త, స్టాంప్‌రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ షహారా భాను దంపతుల పెద్ద కుమారుడు జూటూరు అర్షాద్ బిహెచ్ఎంఎస్ డాక్టర్ డిగ్రీని అందుకున్నారు. హోమియో వైద్యరంగంలో ప్రజలకు సేవలు అందించడము లక్ష్యమని డాక్టర్ అర్షాద్ కుటుంబ సభ్యులు తెలిపారు. అర్షాద్ డాక్టర్ పట్టా పొందడముతో జూటూరు కుటుంబంలో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, జూటూరు బ్రదర్స్ హనీఫ్, ఇస్మాయిల్, అమీర్, రహిమాన్, జూటూరు ఫిరోజ్, రబ్బాని, సర్దార్ తదితర బంధుమిత్రులు బంధుమిత్రులు డాక్టర్ అర్షాద్‌ను అభినందించారు

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో వీరరాజు



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు సచివాలయాన్ని ఎంపీడీవో వీరరాజు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలోని పలు రికార్డులు, హాజరు పట్టిక మొదలైన వాటిని పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలు, అలాగే వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై సచివాలయ సిబ్బందికి తగు సూచనలు అందించారు. ప్రజలకు సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థుల కోసం ఉపాధ్యాయుల ప్రత్యేక సహాయం



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం నూరు రోజుల ప్రణాళిక ప్రారంభమైన సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ యాదవ్ స్వయంగా ఐకాన్ వారు రూపొందించిన స్కోర్ మోర్ మోడల్ పేపర్స్ పుస్తకాలను విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 30 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. మరో ఆంగ్ల ఉపాధ్యాయుడు రాజశేఖర్ నాయుడు, పాఠశాలలో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కుర్చీల కొరత కనిపించిన సందర్భంలో స్పందించి 20 కుర్చీలను పాఠశాలకు ఉచితంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు ఇద్దరు ఉపాధ్యాయులు చేసిన సహాయానికి అభినందనలు తెలిపారు

## అమిత్ షా మంత్రిత్వశాఖలో హిందీ సలహాదారుగా ఎస్. గైబువల్లి నియామకం



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
కేంద్ర సహకార మంత్రిత్వశాఖలో మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో హిందీ భాషాభివృద్ధి కోసం హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ను హిందీ సలహాదారుగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ ద్వారా నియమించింది. ఈ నియామకం తెలుగు ప్రజలకు దక్కిన అరుదైన గౌరవం అని రాష్ట్ర హిందీ భాషా సంఘాలు అభివర్ణిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎస్. గైబువల్లి మాట్లాడుతూ నేను 18 ఏళ్ల వయసు నుండి హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తున్నాను. తెలుగు రాష్ట్రాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహించాము. హిందీ భాష సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మంత్రులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం పనిచేశాము. నా కృషిని గుర్తించి ఈ నియామకం ఇచ్చినందుకు కేంద్ర మంత్రి అమిత్ షా గారికి, కేంద్ర ప్రభుత్వ పెద్దలకి హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. హిందీ భాషాభిమానులు, ప్రముఖులు ఎస్. గైబువల్లి నియామకానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇది తెలుగు వారికి దక్కిన ప్రత్యేక గౌరవమని అన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



గుడిబండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
గుడిబండ మండలం కుంభరనాగేపల్లి గ్రామంలో సర్పంచ్ నాగభూషణ్ మరియు ఎంపీటీసీ శాంతమ్మ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



ఉరవకొండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. పావని ఆధ్వర్యంలో ఈ రోజు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డా. పావని గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తపరిక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఆరోగ్య అవగాహన కల్పించారు. కాల్షియం ఫోలిక్ యాసిడ్ మాత్రలు వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. తల్లిపాల బ్యాంక్ అనంతపురం లో ఉన్నదని తల్లిపాల దానం గురించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గర్భవతులు వారి సహాయకులకు హెల్త్ సూపర్వైజర్ శేఖర్ స్టాఫ్ నర్స్ సునీత భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగయ్య డెప్యూటీ హెచ్ ఇఓ ఎస్ ఎం డి షఫీ సూపర్వైజర్ శేఖర్ స్వర్ణలత స్టాఫ్నర్సులు అనిత సునీత జీనాతున్నిసా ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ ఎల్ టి విజయ ప్రసాద్. హెల్త్ అసిస్టెంట్ రమేష్ ఏఎన్ఎం లు సి హెచ్ ఓ లు ఆశాలు పాల్గొన్నారు

## యాడికి పీ హెచ్ సి లో హైరిస్క్ గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి ఆదేశాల మేరకు, జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు సూచనలతో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన అన్ని రకాల రక్తపరీక్షలు చేయడం జరిగింది. గర్భిణీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు గర్భిణీలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడేలో ఇంటి ఆవరణలోని తొట్లు, నీటి నిల్వ పాత్రలను పూర్తిగా శుభ్రపరచి ఒక గంటపాటు ఆరబెట్టాలని సూచించారు. అదనంగా హై రిస్క్ గర్భిణీలు కాన్పు సమయానికి కనీసం వారం రోజుల ముందుగానే ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వాలని, కాన్పుకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ జుబేదా మేడం, పీహెచ్ఎన్ శోభకుమారి, మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌ఎచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు ప్రేమను చాటిన డేవిడ్ కుటుంబం



యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో క్రిస్మస్ శుభ సందర్భంగా నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగులో నివాసం ఉంటున్న రియల్ గాడ్ గాస్పల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రేవరెండ్ దూళ్ల డేవిడ్, ఆయన భార్య దీవెనమ్మ, కుటుంబ సభ్యులు జయకర్, బాబు, బ్యూలా, మనవడు యోనా, యోనోష కలిసి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో ఉన్న నిరాశ్రయులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మొత్తం 45 మంది స్త్రీలు, పురుషులకు సుమారు రూ.20,000 విలువైన దుస్తులను అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

క్రిస్మస్ అంటే కేవలం ఆరాధన, ఆనందం మాత్రమే కాదు. పేదలకు, నిస్సహాయులకి చేయూత అందించడం, వారిని పరామర్శించడం అదే క్రీస్తు చూపిన నిజమైన ప్రేమ. ఆ ప్రేమను మా వంతుగా పంచుతున్నామని రేవరెండ్ దూళ్ల డేవిడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానుయేల్ గాడ్ విజన్ మినిస్ట్రీస్ పాస్టర్ చిట్టి బాబు, పాస్టర్ జయపాల్ పాల్గొని ఆశ్రమ వాసులను పరామర్శించారు. ఈ సేవా కార్యక్రమానికి విచ్చేసి కష్టాల్లో ఉన్నవారిని నూతన వస్త్రాలతో సంతోషపరిచినందుకు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమ సిబ్బంది, నివాసితులు డేవిడ్ కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## పలు గ్రామాల్లో శాంతిభద్రతల పై అవగాహన





యాడికి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
యాడికి మండల పరిధిలోని నిట్టూరు, చిక్కేపల్లి, బోయరెడ్డిపల్లి గ్రామాలను యాడికి సీఐ శ్రీనివాసులు మంగళవారం సందర్శించారు. గ్రామాలలో శాంతిభద్రతలు, ఫ్యాక్షన్ సమస్యలు, సామాజిక భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి యుత వాతావరణం నెలకొనేలా ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. చట్టవిరుద్ధ చర్యలు, వ్యక్తిగత గొడవలు, ఫ్యాక్షన్ మనస్తత్వం దూరం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు, గొడవలు ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గ్రామాల బాట పట్టి..కాలనీలలో 'మహిళా భద్రత' పై అవగాహన కార్యక్రమాలు




పుట్టపర్తి , డిసెంబర్ 9 (అనంత ప్రభ )
జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి గ్రామాల బాట పట్టారు. కాలనీలు, గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించి 'మహిళా భద్రత' నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణ కు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.

సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.

మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను తెలియజేశారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో ప్రజలు ప్రతి ఒక్కరూ గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని కోరారు.

డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)గృహ హింస ,181మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర

## ఉరవకొండ ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా మహమ్మద్ రఫీ బాధ్యతల స్వీకరణ



ఉరవకొండ, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా మహమ్మద్ రఫీ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

రాచనాపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రఫీ, పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా ఉరవకొండకు వచ్చారు. ఈ క్రమంలోనే ఆయనకు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన గౌస్ సాహెబ్ పదోన్నతిపై వజ్రకరూరు డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు

## సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర ఆహార సంఘ గౌ. సభ్యులు గంజిమలాదేవి తనిఖీలు



సికెపల్లి, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
శ్రీ సత్యసాయి జిల్లా సికెపల్లి మండలంలో రాష్ట్ర ఆహార సంఘ గౌ.సభ్యులు శ్రీమతి గంజిమలాదేవి గారు శనివారం పలు సంస్థల్లో నిర్వహణ, పంపిణీ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

రాష్ట్ర ఆహార సంఘ గౌ.సభ్యులు ముందుగా సికెపల్లి గ్రామంలో ఉన్న సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇచ్చారు.

తదుపరి ఎంఎల్ఎస్ పాయింట్‌లో చౌక దుకాణాలకు పంపిణీ అయ్యే బియ్యం, చక్కెర తదితర సరుకుల యొక్క నిల్వ, పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ అయ్యే కందిపప్పు, ఆయిల్ మరియు ఇతర పోషకాహార పదార్థాల స్టాక్ రిజిస్టర్‌లు, పంపిణీ విధానాన్ని సమీక్షించారు.

అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, గర్భిణీ స్త్రీలకు అందించే వస్తువులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఇచ్చే పోషకాహారం, హాజరు నమోదు, నిర్వహణ తదితర అంశాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు.

## గిరిజనులపై దాడులు అరికట్టాలి



అనంతపురం, డిసెంబర్ 9 (అనంత ప్రభ )
చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్టీలపై దాడులు తీవ్రమయ్యాయని, ఎస్టీలకు రక్షణ కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జగదీష్‌ను కలిసి వినతి పత్రం అందజేసి, మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గం లత్తవరం తండాకు చెందిన వెంకటేష్ నాయక్‌పై టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప అనవసరంగా కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడన్నారు. ఘటనపై ఉరవకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఇప్పటికైనా గోవిందప్పపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్ష పడేలా చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందునాయక్, లత్తవరం తండా సర్పంచ్ నాగరాజు నాయక్, నాయకులు ప్రసాద్‌నాయక్, ఆంజనేయులు నాయక్, సుంక నాయక్, లక్ష్మణ నాయక్, వీరస్వామి నాయక్, కాశీనాయక్, వార్డు మెంబర్ కుమారస్వామి నాయక్, ఆదిత్య లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు



